తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి

మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్

శనివారం

21 మార్చి 2026





Follow :




# రైతుల పేర్లు ఆన్లైన్‌లో నమోదు చేయాలి

- ఫార్మాసిటీ రైతులకు అండగా ఉంటాం
- వ్యకాసం జిల్లా అధ్యక్షులు పి.అంజయ్య

**యాచారం, మార్చి 20 (జనంసాక్షి) :** గ్రీన్ ఫీల్డ్ రోడ్డు కోసం బలవంతపు భూసేకరణ ఆపాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి.అంజయ్య అన్నారు. భూ రికార్డులలో టీజీఐఐసీ పేరును తొలగించి ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు. యాచారం మండలం కురిమిద్ద గ్రామ అనుబంధ గ్రామమైన మంగళగడ్డ తండా, మర్లకుంటతండా పోతూబోతుతండాలో గ్రీన్ ఫీల్డ్ రోడ్డుకు భూములు తీసుకోవద్దని చేస్తున్న రిలే నిరాహారదీక్షలు శుక్రవారానికి 4 రోజుకి చేరుకుంది. ఈ సందర్భంగా వ్యకాసం జిల్లా అధ్యక్షులు పి.అంజయ్య, కురిమిద్ద గ్రామ వార్డు సభ్యులు మడ్డి సురేష్ దీక్షా శిబిరాన్ని సందర్శించి వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఫోర్త్ సిటీ పేరుతో నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కోర్టులను ధిక్కరించి గ్రీన్ ఫీల్డ్ రోడ్డు కోసం బలవంతపు భూసేకరణ చేయడం సిగ్గు చేటన్నారు. రైతులకు అండగా ఉంటామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు రైతుల కళ్ళలో మట్టి కొడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. గత 4 రోజులుగా గిరిజన రైతులు నిరాహార దీక్షలు చేస్తున్న వారిని కనీసం పట్టించుకునే నాథుడే లేరని వాపోయారు. ఫ్యూచర్ సిటీ, ఫోర్త్ సిటీ పేరుతో రైతులను మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. రైతులను మోసం చేసిన ప్రభుత్వాలు నిలబడిన దాఖలాలు లేవన్నారు. ఇప్పటికైనా రైతుల పేర్లు రికార్డుల్లో రాయాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పేద గిరిజన రైతుల భూములలో నుండి కాకుండా భూస్వాముల భూములలో నుండి గ్రీన్ ఫీల్డ్ రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పాదయాత్రలు చేసినట్లు వివరించారు. గిరిజన రైతులకు న్యాయం జరిగేంత వరకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ రిలే దీక్షలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పంది శేఖర్, రైతులు శంకర్, రాజు, పత్య, రాములు, బద్య, నాయకులు పౌలు, శేఖర్, గోవర్ధన్, శేఖర్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో పీఆర్‌సీ, డీఏల ప్రస్తావన లేదు

## విద్యారంగానికి కేవలం 8.2% మాత్రమే నిధులు

- 18% కేటాయించాలని తపస్ రంగారెడ్డి జిల్లా నాయకుల డిమాండ్
- మహిళా ఆరోగ్య పథకం స్వాగతం.. కానీ ఉచితంగా అందించాలి
- ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం అమలుకు సరిపడా నిధుల్లేవు



**ఇబ్రహీంపట్నం, మార్చి 20 (జనం సాక్షి):** ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన 3,24,234 కోట్ల బడ్జెట్‌లో విద్యా, మానవ వనరులకు కేటాయించిన 26,674 కోట్లు (మొత్తం బడ్జెట్ లో 8.2%) నిరాశపరిచాయని తపస్ రంగారె డ్డి జిల్లా అధ్యక్షుడు కోట్ల కాశిరావు, ప్రధాన కార్యదర్శి పూజారి రమేశ్‌లు మీడియాతో మాట్లాడుతూ విమర్శించారు. ఎన్నికల మేనిఫెస్టోలో విద్యారంగానికి 15% నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మూడో బడ్జెట్‌లో కూడా సరిపడని నిధులు కేటాయించడం దారుణమని వారు అన్నారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్లు 33 నెలలుగా ఎదురుచూస్తున్న పీఆర్‌సీ ప్రస్తావన లేకపోవడం, పెండింగ్ డీఏలపై శ్రద్ధ పెట్టకపోవడం ప్రజలను నిరాశపరిచిందని విమర్శించారు. మహిళా ఆరోగ్య పథకాన్ని స్వాగతిస్తున్నామని, అయితే దానిని ఉచితంగా అందించి సరిపడా నిధులు కేటాయించాలని, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్లతో పాటు గురుకుల, మోడల్ స్కూల్, కేజీబీవీ, ఎస్ఎస్ఏ ఉద్యోగులు, సిబ్బందికి కూడా వర్తింపజేయా లని డిమాండ్ చేశారు. ఉదయం అల్పాహారం, ఇంటర్ వరకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం మంచి ప్రతిపాదన అయినా, దాని అమలుకు గత సంవత్సరం కంటే పెంచిన 3,566 కోట్లు సరిపోవని, రాష్ట్ర బడ్జెట్‌ను సమీక్షిస్తే కనీసం 18% నిధులు విద్యారంగానికి కేటాయించి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోట్ల కాశిరావు, పూజారి రమేశ్‌లు కోరారు.

## క్రీడారంగంలో రాణించేందుకు గ్రామీణ యువత ముందుకు రావాలి

- క్రీడలు శారీరక మానసిక దృఢత్వానికి దోహదపడతాయి
- మోమిన్ పేట ఎస్సై భరత్ భూషణ్
- జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేమారెడ్డి


➤లోపలి పేజీలో


## కామ్రేడ్ ఠాను నాయక్ స్పూర్తితో పేద ప్రజలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

**యం. గోపి నాయక్**



**హయత్ నగర్, మార్చి 20 (జనం సాక్షి) :** యన్ టీ ఆర్ నగర్, బంజారా కాలనీలో కామ్రేడ్ ఠాను నాయక్ 77వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు యం గోపి నాయక్ వారి చిత్ర పటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా గోపి నాయక్ మాట్లాడుతూ కామ్రేడ్ ఠాను నాయక్ తల్లిదండ్రులు జనగాం తాలూకా ధర్మపురానికి చెందిన వారు వారికీ ఆరుగురు బిడ్డలు వారిలో ఠాను నాయక్ నాలుగోవ  సంతానం అని తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి ప్రారంభానికి 15 సంవత్సరాలకు పూర్వమే పరమ దురాంర్గులైన విసునూరు దేశముఖ్ పూసుకూరి రాఘవరావు అనే కంట్రాక్టరులు అక్రమంగా తమ భూములు ఆక్రమించుకొని దౌర్జన్యం చేస్తుంటే ఠాను నాయక్ అ చుట్టు పక్కన ఉండే తండాలు, గ్రామాలకు ఏకం చేసి దైర్యం చేపి విసునూరు దేశముఖ్ గుండాలకు తగిన గుణపాఠం చెప్పారు. మళ్ళీ దేశముఖ్ గుండాల  చేతిలో  1950 మార్చి 20 న ముంద్రాయి గ్రామంలో కామ్రేడ్ ఠాను నాయక్ వీరమరణం పొందాడు, తుది ఘడియలో సైతం అయన పెదవు లపై కమ్యూనిస్టు పార్టీ వర్ధిల్లాలి, శత్రువు అంతం కావాలని నినాదాలు చేశారని తెలియజేశారు. ఆర్ కె పురం డివిజన్ పరదిలో ఉన్న పేద ప్రజలకూ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు కటించి ఇవ్వాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వనికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాటోత్ మోహన్ నాయక్, సబవత్ రవి నాయక్,  యం లాలు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్‌లో బీఆర్ఎస్‌కు భారీ షాక్.. కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు



**ఉప్పల్, మార్చి 20 (జనం సాక్షి):** ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి భారీ దెబ్బ తగిలింది. ఉప్పల్ డివిజన్ పరిధిలోని లక్ష్మీనారాయణ కాలనీకి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమం ఉప్పల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించగా, ఉప్పల్ నియోజక వర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి సమక్షంలో చేరికలు జరిగాయి. పార్టీలో చేరిన వారిని పరమేశ్వర్ రెడ్డి కండువా లు కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో "ఇందిరమ్మ రాజ్యం"లో ప్రజాపాలన కొనసాగుతోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల వల్ల ప్రజలు కాంగ్రెస్ వైపు ఆకర్షితులవుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో లక్ష్మీనారాయణ కాలనీ పెద్దలు రాములు, సత్తయ్య, వెంకటయ్య, బిక్షపతి, సత్యనారాయణ, రఘుపతి రెడ్డి, ప్రశాంత్, నరేష్, జాకర్, లింగాచారి, భాస్కర్ రెడ్డి, లక్ష్మణ్, బొడ్డు రఘు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు లూకాస్, వెంకట్ రెడ్డి, సురేందర్ రెడ్డి, కంది శ్రవణ్ రెడ్డి, గణేష్ నాయక్, ఉపేందర్ రెడ్డి, ఆగం రెడ్డి, మొలకలపల్లి రాజేష్ ముదిరాజ్, సుంకు శేఖర్ రెడ్డి, విజయకుమార్, బాలయ్య బాబు, కిషన్ నాయక్, సత్తిరెడ్డి, రాజన్న, ధర్మేందర్ నాయక్, జంగయ్య, వాసు నాయక్, సుమన్ నాయక్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఈటల రాజేందర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కళ్లెం నవజీవన్ రెడ్డి

**హయత్ నగర్, మార్చి 20(జనం సాక్షి) :** తెలంగాణ ఉద్యమకారులు, మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ జన్మదిన సందర్భంగా వారి నివాసంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో హయత్ నగర్ తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, వారిని శాలువాతో సత్కరించి, హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎల్‌బి నగర్ అసెంబ్లీ ఇంచార్జ్ సామ రంగా రెడ్డి, హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, జిల్లా ఎస్ సి మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్,నాయకులు జంగా రెడ్డి, ఎర్ర శ్రీకాంత్, అరుణ్, బీజేవైఎం నాయకులు ఎర్ర ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు.



## అలియాబాద్ మున్సిపాలిటీని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తా : చైర్ పర్సన్ శీరిష కృష్ణారెడ్డి



**శామీర్ పేట్, మార్చి 20(జనం సాక్షి) :** పార్టీలకు అతీతంగా అలియాబాద్ మున్సిపల్ అభివృద్ధికి కృషి చేస్తానని చైర్ పర్సన్ కంతం శిరీష కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం రోజు అలియాబాద్ మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ కంతం శిరీష కృష్ణారెడ్డి అధ్యక్షతన మొదటి సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 20 వార్డుల్లో వార్డుకు 5 లక్షల రూపాయల చొప్పున 1 కోటి రూపాయల తో అభివృద్ధి పనులకు తీర్మాణం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. అలియా బాద్ మున్సిపాలిటీ అభివృద్ధికి కౌన్సిలర్లు అందరూ సహకరించాలని విడతల వారిగా మున్సిపాల్టీలో సమస్యల ను పరిష్కరించుటకు తగు చర్యలు తీసుకుంటామని తెలియచేశారు. అధికారులు 100 శాతం ఇంటి పన్నులు, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు వసూలు చేసి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ చంద్ర శేఖర్, వైస్ చైర్మన్ కన్రెడ్డి మాలతి, డిప్యూటీ ఈఈ నరసింహ రాజు, టిపిఓ వికాస్, ఏఈ సనా షాహిన్, కౌన్సిల్లర్లు, మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్.ఓ వేణు గోపాల్, శానిటరీ ఇన్స్పెక్టర్, శ్రీనివాస్, ఆర్ఐలు విజయ్ కుమార్, ప్రమీల, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడారంగంలో రాణించేందుకు గ్రామీణ యువత ముందుకు రావాలి

- క్రీడలు శారీరక మానసిక దృఢత్వానికి దోహదపడతాయి
- మోమిన్ పేట ఎస్సై భరత్ భూషణ్
- జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేమారెడ్డి



**మోమిన్ పేట మార్చి 20 (జనంసాక్షి) :** మారుమూల గ్రామాల యువత క్రీడల్లో రాణించి నైపుణ్యత సాధించి ఉన్నత శిఖరాలను అదిరోయించాలని, మోమిన్ పేట ఎస్సై భరత్ భూషణ్. జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వేమారెడ్డిలు పేర్కొన్నారు. శుక్రవారం మోమినిపేట మండల పరిధిలోని లుచ్చా నాయక్ తండాలో ఏ ఆర్ ఆర్ క్రికెట్ టోర్నమెంట్ ను, యూత్ కాంగ్రెస్, నాయకులు, తాప్సీరామ్, ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు గ్రామీణ ప్రాంతాల్లో యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా, క్రీడల పట్ల దృష్టి సారించి సమాజంలో అభివృద్ధి చెందాలని వాటిల్లో నైపుణ్యతను సాధించి, ఆయా క్రీడల్లో రాణించాలన్నారు. మారుమూల గ్రామాల్లో ఇలాంటి క్రీడా పోటీలను నిర్వహించేందుకు యువత ముందుకు రావడం అభినందనీయమని వారు కొనియాడారు. మండల పరిధిలో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించేందుకు యువత ఉత్సాహంతో ముందుకు వస్తే దాతలు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ క్రీడా పోటీలకు 40 టీములు వచ్చాయని, వాటిలో మొదటి బహుమతి 30,000, వేలు, రెండవ బహుమతి 20000 వేలు ఇచ్చేందుకు అంగీకరించిన దాతలను యువత అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుభాష్, మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు గిరి సింగ్, పి బాబు, ఉప సర్పంచ్ లక్ష్మిచరణ్, ఆర్గనైజర్ లు సునీల్, భాస్కర్, మహేష్, రాజేష్, నాయకులు ముని కుమార్, సతీష్ ఆయా గ్రామాల యువత తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల మహిళ డిగ్రీ కళాశాలలోసెయింట్ జాన్ అంబులెన్సు ఇండియా ఆధ్వర్యంలో సిపిఆర్‌పై అవగాహన




**శామీర్‌పేట్, మార్చి 20 (జనం సాక్షి) :** శామీర్‌పేట్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో శుక్రవారం లైఫ్ సేవింగ్ స్కిల్స్ సిపిఆర్ కార్డియో పల్మనరీ రిససిటేషన్ కార్యక్రమాన్ని సెయింట్ జాన్ అంబులెన్సు ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్య క్రమాన్ని డాక్టర్ డి భాగ్యలక్ష్మి, సెయింట్ జాన్ అంబులెన్సు ఇండియా సీనియర్ ఫ్యాకల్టీ కే. సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. ఇది పూర్తి స్థాయి చికిత్స కాదని, రోగిని బ్రతికించడానికి చేసే ప్రయత్నం మాత్రమేనని తెలిపారు. ఇందులో భాగంగా, ముందుగా రెస్పాన్స్ చెక్ చేసి, వెంటనే ఎమర్జెన్సీ సర్వీసెస్‌కు కాల్ చేయ్యాలని, రోగి శ్వాసను పరిశీలించి, సిపిఆర్ మరియు రెస్క్యూ బ్రీతింగ్ ఎలా చేయ్యాలో డెమో ఇస్తూ వివరించారు. చాల మంది విద్యార్థినులు మరియు కొంతమంది అధ్యాపకులతో సిపిఆర్ ప్రాక్టీస్ చేయిస్తూ శిక్షణ ఇచ్చారు. అధ్యాపకులు, విద్యార్థినులు తాము నేర్చుకోవడానికి ఎంతో ఉత్సాహాన్ని కనబరిచా రని ప్రిన్సిపాల్ డాక్టర్ ఇస్రాత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో, వైస్ ప్రిన్సిపాల్ స్రవంతి, అధ్యాపకులు చేతన, సంధ్యారాణి, గీత, ప్రసన్నలక్ష్మి, నూతన, విద్యార్థినులు పాల్గొన్నారు.

## చెత్తను ఇష్టానుసారంగా ఎక్కడపడితే అక్కడ వేయకండి

### 24వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ పటేల్ బాలకృష్ణారెడ్డి

**తాండూరు మార్చి 20 (జనంసాక్షి) :** చెత్తను ఇష్టానుసారంగా ఎక్కడపడితే అక్కడ వేయకుడదని 24వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ పటేల్ బాలకృష్ణారెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ పరిధిలోని 24వ వార్డులో గత కొన్ని రోజులుగా మోరీలో పేరుకుపోయిన చెత్తను తొలగింప చేశారు. ఈ సందర్భంగా 24వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ పటేల్ బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎండాకాలం దృష్టిలో పెట్టుకుని మోరిలో పేరుకుపోయిన చెత్తను తొలగింపజేయడం జరిగింది అని తెలిపారు. వార్డు ప్రజలు చెత్తను మున్సిపల్ ట్రాక్టర్లకు అందజేయని సూచించారు చెత్తను ఇష్టానుసారంగా వేయడం ద్వారా సమస్యలు ఎదురవుతున్నాయని వెల్లడించారు. తడి పోడిచెత్తను వేరు చేసి మున్సిపల్ టాక్టర్లకు అందించాలని కోరారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలి: మండల పార్టీ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి

**శంకర్ పల్లి, మార్చి 20 (జనం సాక్షి) :** మండలంలోని టంగుటూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా మైపాల్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా అనిల్ శుక్రవారం మండల పార్టీ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ రవీందర్ రెడ్డి,ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ...పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని కాంగ్రెస్ అమలు చేస్తున్న హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బద్దం హరిత కృష్ణారెడ్డి,ఉప సర్పంచ్ అంతయ్య,మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, వార్డ్ మెంబర్స్, పాండురంగారెడ్డి, రంగారెడ్డి, జంగయ్య, మరియు మల్లేశం, రమేష్, మాజీ ఎంపిటిసి యాదిరెడ్డి, మాణిక్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఉద్యోగి ఆత్మహత్య

### ప్రేమ వ్యవహారమే కారణమా?

**మల్కాజిగిరి మార్చి 20 (జనం సాక్షి) :** ప్రేమించిన యువతి తల్లి పెళ్లికి నిరాకరించిందన్న మనస్తాపంతో ఓ యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన నేరెడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓల్డ్ సఫిల్గూడలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. కామారెడ్డి జిల్లా బాన్సువాడకు చెందిన నరేష్ (23) నగరంలోని ఒక ప్రైవేట్ సంస్థలో ఉద్యోగం చేస్తున్నాడు. తన స్నేహితుడు భీమేష్‌తో కలిసి ఓల్డ్ సఫిల్గూడలోని సుధా నగర్‌లో నివాసముంటున్న రిటైర్డ్ ఉద్యోగి బాలరాజు ఇంట్లో జనవరి నెలలో అద్దెకు దిగాడు. ఉగాది పండుగ కావడంతో స్నేహితుడు భీమేష్ తన సొంత గ్రామానికి వెళ్లాడు. శుక్రవారం సాయంత్రం 4 గంటల సమయంలో నరేష్ గదిలో ఉరివేసుకుని ఉండటాన్ని గమనించిన ఇంటి ప్రక్కవారు యజమానికి సమాచారం అందించారు. ఇంటి యజమాని ఫిర్యాదు మేరకు ఘటన స్థలాన్ని చేరుకున్న పోలీసులు లోపలికి వెళ్లి చూడగా, నైలాన్ తాడుతో సీలింగ్ ఫ్యాన్ హుక్కు వేలాడుతూ నరేష్ మృతి చెంది ఉన్నాడు. ఘటనా స్థలంలో పోలీసులకు ఒక సూసైడ్ నోట్ లభ్యమైంది. అందులో "నేను ప్రేమించిన వర్ష వాళ్ళ అమ్మ మా పెళ్లికి ఒప్పుకోనందున మనస్తాపంతో చనిపోతున్నాను" అని రాసి ఉంది. ప్రేమ విఫలమవడమే ఈ ఆత్మహత్యకు ప్రధాన కారణమని ప్రాథమికంగా భావిస్తున్నారు. ఇంటి యజమాని బాలరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నేరెడ్‌మెట్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## మరలకుంట తండా రైతులకు అండగా ఉంటాలి

### తాటిపర్తి గ్రామ సర్పంచ్ నీలం ఝాన్సీ రమేష్



**యాచారం, మార్చి 20 (జనం సాక్షి):** మండల పరిధిలో కురుమిద్ద గ్రామపంచాయతీ సమీపంలో మరల కుంట తండా రైతులకు అండగా ఉంటామని తాటిపర్తి గ్రామ సర్పంచ్ నీలం ఝాన్సీ రమేష్ భరోసా ఇచ్చారు. శుక్రవారం భూ సమస్యల కోసం నిరాహార దీక్ష చేస్తున్న రైతులకు సంపూర్ణ మద్దతు పలికారు. రాష్ట్ర ప్రభుత్వం, రెవిన్యూ అధికారులు ఓ సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడలో ఫ్యూచర్ సిటీ రైతులకు అండగా ఉండి, మరొక ఉద్యమానికి నాయకత్వం వహించేల కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సటూ మల్లేష్, నక్క గోపాల్ పాల్గొన్నారు.

## పేదల పెన్నిధి సీఎం రేవంత్ రెడ్డి : రాజేష్ రెడ్డి

### ప్రజా ప్రభుత్వంలోనే పేదల సొంతింటి కల సహకారం



**బొంరాస్ పేట, మార్చి 20 (జనం సాక్షి):** పేదల సొంతింటి కల ప్రజా ప్రభుత్వంలోనే సాధ్యమని వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బొట్లవాని తండా గ్రామ పంచాయతీ పూర్యా నాయక్ తండాలో నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధి హామీ కౌన్సిల్ సభ్యుడు నర్సింలు గౌడ్ తో కలిసి హాజరై ప్రారంభించారు. సీఎం రేవంత్ రెడ్డి పేదల పెన్నిధిగా అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎస్సిఎస్ చైర్మన్ జయకృష్ణ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాములు గౌడ్, నాయకులు అంజిల్ రెడ్డి,మల్లికార్జున్, నరసింహనాయుడు, దేశ్యా నాయక్, మల్లేష్, బాలరాజు గౌడ్, మేగ్యా నాయక్ పాల్గొన్నారు.

## సీజ్ చేసిన ఇసుకను పరిశీలించిన ఫారెస్ట్ సెక్షన్ అధికారి

### అడవిలో తనిఖీలు చేసిన ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి



**ధారూర్ మర్చి 20(జనంసాక్షి) :** మండల పరిధిలోని అల్లాపూర్, నాగసముందర్, రుద్రారం, అడవి సెక్షన్‌లో ఇసుక డంపింగ్ జరుగుతున్నట్టు వచ్చిన సమాచారంతో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో అధికారులు సమగ్రంగా పరిశీలించారు. అక్రమంగా ఇసుక రవాణా చేసి అడవిలో డంపింగ్ చేయడం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని అడవుల నాశనానికి దారితీసే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి మాట్లాడు తూ... అడవి ప్రాంతాల్లో అక్రమ ఇసుక రవాణా నిల్వలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అల్లాపూర్, నాగ సముందర్, రుద్రారం, అడవి పరిధిలో పర్యవేక్షణను కట్టుదిట్టం చేస్తామని,ప్రత్యేక బృందాలతో తరచూ తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. అనుమానాస్పద కదలికలు గమనించిన వెంటనే ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించాలని స్థానిక ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతానికి బ్లాక్ టూ లో ఎక్కడ కూడా అక్రమంగా ఇసుక తరలించడం లేదని గత వర్ష కాలంలో అక్రమంగా తరలించడానికి ప్రయత్నం చేసిన అక్రమార్కుల నుండి ఇసుకను పట్టుకొని పారెస్ట్ అధికారులు సీజ్ చేశారని ఆమె తెలిపారు.

# సిల్వర్ డేల్ పాఠశాలలో రంజాన్ పర్వదిన వేడుకలు

**చేవెళ్ల, మార్చి 20 (జనంసాక్షి)** చేవెళ్లలోని సిల్వర్ డేల్ ఇంటర్నేషనల్ పాఠశాలలో రంజాన్ పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి. పవిత్ర రంజాన్ మాస ప్రత్యేకతల్ని విద్యార్థులు ఉపన్యాసాల ద్వారా తెలియజేశారు. ఆద్యంతం కన్నుల పండుగగా జరిగిన ఈ వేడుకలలో విద్యార్థుల నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ఒకరికొకరు రంజాన్ శుభాకాంక్షలు గ్రీటింగ్ కార్డ్స్ ద్వారా తెలియజేశారు. పాఠశాల ఓపెన్ ఆడిటోరియంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






పాఠశాల కరస్పాండెంట్ మోహన్ చారి మాట్లాడుతూ.. ప్రేమ త్యాగం సహనం కి ప్రతీక అయినా ఈ రంజాన్ పండుగ విద్యార్థులలో మతసామరస్యాన్ని పెంపొందిస్తుందని తెలియజేశారు. ప్రిన్సిపల్ సునీత రెడ్డి విద్యార్థులకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పాఠశాల తరఫున రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్నారులు సాంప్రదాయ వేషధారణలో ముస్తాబయ్యి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ వేడుకలలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు

**చేవెళ్ల, మార్చి 20 (జనంసాక్షి)** పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం చేవెళ్ల మండల పరిధి అల్లవాడ, కౌకుంట్ల గ్రామాల్లో పశువులకు గాలి కుంటు (ఎఫ్ఎమ్డి) వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఆలూర్, పల్గుట్ట పశు వైద్యాధికారులు డా.దేవేందర్ రెడ్డి, డా.శిరీష ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు. అధికారులు మాట్లాడుతూ.. పశువులను ప్రాణాంతక వ్యాధుల నుంచి కాపాడేందుకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి టీకాలు వేయించుకోవాలని రైతులకు సూచించారు.





# డిజిటల్ విద్యపై సెంట్రల్ స్క్వేర్ ఫౌండేషన్ దేశవ్యాప్త సర్వే

**ఖైరతాబాద్, మార్చి 20 (జనంసాక్షి) :** ప్రాథమిక విద్యా సంస్కరణల రంగంలో పనిచేస్తున్న న్యూఢిల్లీ కేంద్రంగా ఉన్న స్వ చ్ఛంద సంస్థ సెంట్రల్ స్క్వేర్ ఫౌండేషన్ దేశ వ్యాప్తంగా నిర్వహించిన భారీ సర్వే రెండో సంచిక 'భారత్ సర్వేఫర్ ఎడ్ టెక్(బేస్)' ను తాజాగా విడుదల చేసినట్లు సెంట్రల్ స్క్వేర్ ఫౌండే షన్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ శవేతా శర్మా కుక్రేజా శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ తెలంగా ణలో అల్పాదాయ వర్గాల కుటుంబాల్లో ఉన్న తల్లి దండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు బోధన, అభ్యాస ప్రక్రియలో టెక్నాలజీని ఎలా వినియోగిస్తు న్నారనే అంశంపై ఈ సర్వే స్పష్టమైన వివరాలు అందించినట్లు చెప్పారు. ఈ సర్వేలో సుమారు 1,500 మంది పాల్గొన్నారని, వీరిలో 1,250 విద్యా ర్థుల కుటుంబాలతోపాటు 250 మంది ఉపాధ్యా యులు ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, ఎయిడెడ్ పాఠశాలలు, తక్కువ నుంచి మధ్యస్థ ఫీజు వసూలు చేసే ప్రైవేట్ పాఠశాలల్లో చదివే 6-18 ఏళ్ల పిల్లలు ఉన్నకుటుంబాలను ఈ అధ్యయ నం పరిశీలించిందన్నారు. అదే ప్రాంతాల్లో పనిచేసే ఉపాధ్యాయులను కూడా సర్వేలో చేర్చి తరగతి గదుల్లో టెక్నాలజీ వినియోగం ఎలా ఉందో అధ్య యనం చేసినట్లు తెలిపారు.

# నేడు ఆహార భద్రత నమోదు మేళా

## ఉప కమిషనర్ సురేందర్ రెడ్డి

**రాజేంద్రనగర్,మార్చి20(జనంసాక్షి) :** 99 రోజుల ప్రజా పాలన పట్టణ ప్రణాళికలో భాగంగా ఈ నెల 21న ఆహార భద్రత నమోదు మేళా నిర్వహించనున్నట్లు రాజేంద్రనగర్ సర్కిల్ ఉప కమిషనర్ సురేందర్ రెడ్డి తెలిపారు. చిన్న స్థాయిలో ఆహార పదార్థాలు తయారు చేసి విక్రయించే వ్యాపారులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ ఎఫ్ఎస్ఎస్ఏఐ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ మేళాను రాజేంద్రనగర్ పరిధిలోని కిస్మత్పూర్ జీహెచ్ఎంసీ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆహార భద్రత నియమాలు పాటించేందుకు ప్రతి వ్యాపారి తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని, నమోదు ప్రక్రియను సులభంగా పూర్తి చేయడానికి ప్రత్యేకంగా ఈ మేళా ఏర్పాటు చేసినట్లు కమిషనర్ పేర్కొన్నారు.

# చేవెళ్లలో డయాలసిస్ రోగులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

## భాజపా పట్టణం అధ్యక్షుడు అనంతరెడ్డి



**చేవెళ్ల, మార్చి 20 (జనంసాక్షి)** చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ చేయించుకునే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు అతెల్లి అనంత్ రెడ్డి కోరారు. శుక్రవారం ఆయన ఆసుపత్రిలోని డయాలసిస్ కేంద్రాన్ని సందర్శించి సిబ్బందితో మాట్లాడారు. ఈ సందర్భంగా రోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం కొనసాగుతున్న డయాలసిస్ కేంద్రాన్ని పక్కనే ఉన్న పాలియేటివ్ కేంద్రంలోకి మార్చాలని సూచించారు. సమస్యను ఇప్పటికే కలెక్టర్తో పాటు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు అక్కడి వైద్యులు తెలిపారు. అధికారుల ఆమోదం వచ్చిన వెంటనే కేంద్రాన్ని పక్క భవనానికి మార్చే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అంతవరకు రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అనంత్ రెడ్డి వైద్యులను కోరారు. భాజపా నాయకులు మధుకర్ రెడ్డి, జి.శ్రీనివాస్ రెడ్డి, అనిల్, బండారి చంద్రశేఖర్ రెడ్డి, పీసరి శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# ఎంపీ ఈటలకు శుభాకాంక్షల వెల్లువ

**కాప్రా (జనంసాక్షి) :** మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్కు పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. మల్లాపూర్, శక్తి సాయినగర్ డివిజన్ సంగిశెట్టి రవీంద్రసాగర్, బిజెపి మేడ్చల్ డీసీ నెంబర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మహిళ అధ్యక్షురాలు సబిత యాదవ్, డివిజన్ సెక్రటరీ పుణ్యవతి, బూత్ ప్రెసిడెంట్ పి లింగం గౌడ్, ఆనంద్ ఎం నరేష్, మధు, అంజి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భార్య, స్నేహితుడిపై హత్యాయత్నం

## ఇద్దరు అరెస్ట్

**రాజేంద్రనగర్ (జనంసాక్షి) :** శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో హత్యాయత్నం కేసు నమోదైంది. ఇన్స్పెక్టర్ కె. నరేందర్ రెడ్డి వివరాల ప్రకారం, ఫిర్యాదుదారుడు మహబూబ్నగర్ జిల్లా మణికొండ గ్రామానికి చెందిన వ్యక్తి. 2020లో ఒక ప్రైవేట్ ఉపాధ్యాయురాలిని వివాహం చేసుకున్నాడు. కుటుంబ కలహాల కారణంగా గత కొంతకాలంగా భార్యాభర్తలు విడిగా ఉంటున్నారు. ఇటీవల ఫిర్యాదుదారుని స్నేహితుడు, నాగోల్ నివాసి కోడి నరేష్ తెలిపిన సమాచారం మేరకు, ఈ నెల 19న ఫిర్యాదుదారుడు నరేష్ కలిసి అతని భార్యను అనుసరించారు. మేకలబండ తండా పరిధిలో ఆమె ఉన్న స్విఫ్ట్ కారును ఆపి మాట్లాడే ప్రయత్నం చేశారు. ఈ సమయంలో కారును నడిపిన మాధవరాజు ఫిర్యాదుదారుని భార్య కలిసి కారును రివర్స్లో వేగంగా నడిపి బైక్ను ఢీకొట్టడంతో ఫిర్యాదుదారుడు కోడి నరేష్కు గాయాలయ్యాయి. స్థానికులు వారిని 108 అంబులెన్స్ ద్వారా ముచింతల్ జిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, మాధవరాజు ఫిర్యాదుదారుని భార్యను అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు.

# బడ్జెట్లో ఆర్టీసీకి చిన్నచూపు

## 15వేల కోట్లు ఆర్టీసీకి నిధులు కేటాయించాలి

## టిజిఎస్ఆర్టిసి జేఏసీ డిమాండ్

**ముషీరాబాద్, మార్చి 20 (జనంసాక్షి) :** మహాలక్ష్మి పథకం కింద జీరో టికెట్ విలువ నెలకు 400 కోట్లకు పైనే ఆర్టీసీ ఇస్తుందని, గతంలో ఆర్టీసీకి ప్రభుత్వం ఇవ్వాల్సిన బకాయి 2500 కోట్లు కలిపి ఈ ఏడాది 7300 కోట్లు బడ్జెట్ లో పెట్టాల్సి ఉండగా కేవలం 4305కోట్లు బడ్జెట్ లో పెట్టి ఆర్టీసీపై ఈ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని టి జి ఎస్ ఆర్ టి సి చైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ చైర్మన్ థామస్ రెడ్డి, కన్వీనర్ ఎండి మౌలానా, కో కన్వీనర్లు కత్తుల యాదయ్య, సుద్దాల సురేష్, యాదగిరి లు ఒక ప్రకటన లో విమర్శించారు. గత బడ్జెట్ లో బస్ పాస్ రాయితీలు ఏడాదికి 600 కోట్లు పెట్టాల్సి ఉండగా మొండి చేయి చూపిన ప్రభుత్వం, ఈ బడ్జెట్ లోకూడ విస్మరించడం తగదనిక అన్నారు. కేవలం మహాలక్ష్మి పథకం కింద మాత్రమే అరకొర నిధులు కేటాయించి, ఆర్టీసీ అభివృద్ధికి,రద్దీకి అనుగుణంగా కొత్త బస్సుల కొనుగోలుకు, విద్యుత్ బస్సుల కొనుగోలుకు, నూతన డిపోల నిర్మాణాలకు, కార్మికులకు ఇవ్వాలిన 2021-2025 రెండు వేతన సవరణలకు,రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలకు, సీసీఎస్, పీఎఫ్, ఎస్ఆర్ బీఎస్, ఎస్ బీటీ చెల్లిశీపులకు ఒక్క రూపాయి కూడా కేటాయించక పోవడాన్ని జేఏసీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. బడ్జెట్ సమావేశాలు ముగిసే లోపు ప్రభుత్వం పునరాలోచన చేసి ఇతర మార్గాల ద్వారా ఆర్టీసీ కి 15వేల కోట్లు కేటాయించి ప్రభుత్వశీ ఆర్టీసీ సంస్థ పట్ల ఉద్యోగుల పట్ల తన చిత్తశుద్ధిని చాటుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# బడ్జెట్లో జర్నలిస్టులకు పూర్తి నిరాశ

## టీయూడబ్ల్యూజే హెచ్ 143 ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షులు సూరమోని సత్యనారాయణ సాగర్

**ఇబ్రహీంపట్నం , మార్చి 20 ( జనం సాక్షి ) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్పై టీయూడబ్ల్యూజే హెచ్ 143 ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షులు సూరమోని సత్యనారాయణ సాగర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్లో జర్నలిస్టులకు సంబంధించిన ఒక్క ప్రస్తావన కూడా లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. సమాచార శాఖను పూర్తిగా మరిచిపోయిన ప్రభుత్వం, మీడియా అకాడమీ గురించి కూడా ఒక్క మాట ప్రస్తావించలేదని విమర్శించారు. బడ్జెట్లో నిధుల కేటాయింపులు లేకుండా జర్నలిస్టుల సంక్షేమ కార్యక్రమాలు ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు. ఇండ్లస్థలాల కేటాయింపు, డిజిటల్ హెల్త్ కార్డులు, మహిళా జర్నలిస్టుల సమస్యలపై కూడా ఎలాంటి చర్చ లేకపోవడం అన్యాయమని పేర్కొన్నారు.



## ఉపాధి హామీ కూలీల సమస్యలు తెలుసుకున్న సిపిఎం

**అబ్దుల్లాపూర్‌మెట్టు (జనంసాక్షి) :** అబ్దుల్లాపూర్‌మెట్టు మండలంలోని మజీద్‌పూర్‌లో ఉపాధి హామీ కూలీల సమస్యలను సిపిఎం పార్టీ అబ్దుల్లాపూర్ మెట్టు మండల కమిటీ పరిశీలించింది. ఈ సందర్భంగా కూలీలతో నేరుగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏర్పుల నరసింహులు మాట్లాడుతూ, గతంలో ఉపాధి కూలీలు మూడు కిలోమీటర్లకు మించి పని చేసినప్పుడు రవాణా చార్జీలు చెల్లించేవారని, ప్రస్తుతం అవి ఇవ్వడం లేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. అలాగే మంచినీటి సౌకర్యం, మెడికల్ కిట్లు, గడ్డపారలు, మేటీలకు ఇచ్చే వేతనాలు, ఎండలో పనిచేసే సమయంలో టెంటు వంటి ప్రాథమిక సౌకర్యాలు కూడా ప్రస్తుతం అందించడం లేదని కూలీలు పేర్కొన్నారని చెప్పారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ సౌకర్యాలు తగ్గించబడినట్లు విమర్శించారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ సమయంలో పేదలకు ఉపాధి కల్పించేందుకు తీసుకొచ్చిన కీలక పథకమని, ప్రస్తుతం బిల్లులు సక్రమంగా కేటాయించకపోవడం, అవసరమైన సౌకర్యాలు కల్పించకపోవడం వల్ల ఈ పథకాన్ని బలహీనపరిచే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ఉపాధి హామీ కూలీలకు అందాల్సిన అన్ని హక్కులు, సౌకర్యాలు వెంటనే కల్పించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు వర్గాల బాలరాజ్, గుండె శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్ బోయిని మంజుల



**పెద్దేముల్, మార్చి 20 (జనంసాక్షి) :** తాండూర్ శాసనసభ్యులు బయ్యని మనోహర్ రెడ్డి సహకారంతో గోపాల్ పూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని సర్పంచ్ బోయిని మంజుల బిచ్చన్న ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం పెద్దేముల్ మండలం గోపాల్ పూర్ గ్రాములో అనుసుజ ఇంటి నుడి టి.బిచప్ప ఇంటి వరకు,అలాగే ఈరప్ప నుడి బలరాజ్ గౌడ్ ఇంటి వరకు, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన రూ. 5 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బోయిని మంజుల బిచ్చన్న మాట్లాడుతూ. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆశీస్సులతో గ్రామని మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు.రానున్న రోజుల్లో గ్రామంలోని ప్రతి వీధిలో సీసీ రోడ్ల నిర్మాణం, మురుగు కాలువల నిర్మాణం చేపట్టి గ్రామాన్ని అన్ని విధాల మౌలిక వసతులు మెరుగుపరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు పెద్దేముల్ మండలం,యూత్ ప్రెసిడెంట్ బోయిని మహేష్ కుమార్. వార్డు మెంబర్లు నర్సిములు. బసవరాజ్.రాజు. కాంగ్రెస్ నాయకులు నాయకులు జర్నప్ప శ్రీకాంత్ మహేష్ కరోబార్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఈటల రాజేందర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శేఖర్ ముదిరాజ్



**రాజేంద్రనగర్,మార్చి20 (జనంసాక్షి) :** బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ జన్మదిన సందర్భంగా కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్, రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు నిరుడు శేఖర్ ముదిరాజ్ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం శామీర్‌పేట్‌లోని ఆయన నివాసంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా శేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడు ఈటల రాజేందర్‌కు ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు. ప్రజాసేవలో మరింత ఉన్నత స్థానాలు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మహేష్ యాదవ్, ఉపాధ్యక్షులు నరేష్ యాదవ్, పవన్ సాయి, ప్రేమ్ కుమార్, ఈగ లక్ష్మణ్, ప్రవీణ్ గౌడ్, నిరుడు కిరణ్, గణేష్, సాయి యాదవ్, సందీప్ యాదవ్, గంగని అరుణ్, హర్షవర్ధన్ రెడ్డి, సాయి రెడ్డి, ఉదయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల మార్కెట్ యార్డ్‌లో మేకలు, గొర్రెల సంత ప్రారంభం



**చేవెళ్ల, మార్చి 20 (జనంసాక్షి)** గొర్రెలు, మేకల వ్యాపారులకు ఒకే చోట సౌకర్యవంతంగా కొనుగోలు, అమ్మకాలు నిర్వహించుకునే విధంగా ఈ సంత ఏర్పాటు చేయడం ఎంతో ప్రయోజనకరం అని చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని మార్కెట్ కార్యాలయం ఆవరణలో మేకలు, గొర్రెల క్రయ విక్రయ సంతను శుక్రవారం ప్రారంభించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే మేకల మండిని ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులు, వ్యాపారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఆదాయాన్ని పెంచుకోవాలని కోరారు. చేవెళ్ల ప్రాంత ప్రజలు కూడా ఈ మార్కెట్ సదుపాయాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కాసుల రాముగౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్యగౌడ్, వైస్ చైర్మన్ బేగరి రాములు, మాజీ సర్పంచ్, కౌన్సిలర్ బండారి శైలజాఆగి రెడ్డి, మల్గారి జనార్ధన్ రెడ్డి, మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు లొంక శ్రీనివాస్ గౌడ్, రవీందర్ రెడ్డి, టేకులపల్లి శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచులు, డైరెక్టర్లు, స్థానిక పశుపోషకులు తదితరులు పాల్గొన్నారు.

# సురంగల్‌లో ముస్లిం సోదరులతో ఇఫ్తార్ విందు



**మొయినాబాద్, మార్చ్ 20 (జనంసాక్షి) :** రంజాన్ మాసం సందర్భంగా మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సురంగల్‌లో 14వ వార్డ్ కౌన్సిలర్ కర్రోల శ్రీధర్ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ విందులో గ్రామ ప్రజలు పెద్దఎత్తున పాల్గొని ఐక్యతను చాటారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ శ్రీధర్ మాట్లాడుతూ.. ఇఫ్తార్ అనేది సమానత్వానికి ప్రతీక అని, మహమ్మద్ ప్రవక్త అన్ని మతాలు, కులాలకు అతీతంగా అందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చే ఉద్దేశంతో ఈ సంప్రదాయాన్ని ప్రారంభించారని తెలిపారు. సమాజంలో ఐక్యత, సోదరభావం పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం అంజిరెడ్డి, సభ్యులు ఎండి షఫీ, ఎట్టయ్య గౌడ్, అశోక్ గౌడ్, ఎండి ఇస్మాయేల్, ఎండి మహబూబ్, సద్దాం, కర్రోల నర్సింగ్ రావు, ధనరాజ్, కన్నా, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

# మల్కాపూర్‌లో దాతల ఉదారత దేవాలయానికి భూమి విరాళం



**చేవెళ్ల, మార్చి 20 (జనంసాక్షి)** దేవాలయ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు చేయాలని గ్రామ పెద్దలు పేర్కొంటూ, మల్కాపూర్ వార్డులో హనుమాన్ దేవాలయానికి దాతలు భూమి విరాళంగా అందించడం ప్రశంసనీయమని అన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని మల్కాపూర్‌లో హనుమాన్ దేవాలయం సమీపంలోని తమ సొంత స్థలాన్ని బక్కారెడ్డి మాణిక్య రెడ్డి, శేరిపాల నర్సింహారెడ్డి, శేరి అడవి రెడ్డి, నరసింహారెడ్డి, శేరి ఎడ్డి సత్తి రెడ్డి, మొత్తం 190 గజాల భూమిని దేవాలయానికి సమర్పించారు. ఈ విరాళం ద్వారా ఆలయ విస్తరణ, భక్తులకు సౌకర్యాల కల్పనకు మార్గం సుగమమవుతుందని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు. దాతల ఈ ఉదారతతో గ్రామంలో సేవా స్ఫూర్తి పెరుగుతుందని, మరిన్ని సేవా కార్యక్రమాలకు ప్రేరణ కలుగుతుందని స్థానికులు తెలిపారు. ఈ సందర్భంగా మల్కాపూర్ గ్రామ ప్రజల తరఫున హనుమాన్ దేవాలయ కమిటీ సభ్యులు దాతలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని కోరారు.

# గోపన్‌పల్లి రంగనాథ స్వామి ఆలయంలో ఘనంగా ఉగాది ఉత్సవాలు



**శేరిలింగంపల్లి, మార్చి 20 (జనంసాక్షి) :** ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధి గోపన్ పల్లి గ్రామంలోని శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో ఉగాది ఉత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో సాయంత్రము సహస్ర దీపాలంకరణ కార్యక్రమం అనంతరం భక్తకోటి సమూహంతో అంగరంగ వైభవంగా మేళతాళాలు, భాజా భజంత్రీలతో ఆలయ ప్రాంగణం పరిసర ప్రాంతాలలో ఘనంగా పల్లకిలో ఊరేగించడం జరిగింది. అంతకుముందు ఉదయం స్థానిక శ్రీ రంగ బావి స్థలంలో అవభృత స్నాన కార్యక్రమాన్ని ఆచరింపజేసి గుడికి ఊరేగింపుగా తరలింప చేశారు. సమస్త భక్తకోటి సమక్షంలో ఆలయ ప్రాంగణంలో శ్రీ పరాభవ నామ సంవత్సర పంచాంగశ్రవణం కార్యక్రమం అట్టహాసంగా సాగింది. అనంతరం ఆహుతులందరికీ తీర్థ ప్రసాద వితరణ జరిగింది. అయితే ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, దేవాలయం కమిటీ అధ్యక్షులు రవీంద్ర ప్రసాద్ దూబే, ప్రధాన కార్యదర్శి ఇ. అనీల్ కుమార్, ఉపాధ్యక్షులు కె. నరసింహ, కార్యదర్శులు జె. జితేందర్, బి.పోచయ్య, సభ్యులు ఎస్.రాజు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.